19

# విధేయతకు ప్రత్యామ్నాయమేదియూ లేదు

## (మత్తయి 7:21-8:1)

మనకు మనమే రక్షణ పొందలేమని, కృపచేతనే మనం రక్షించబడ్డామని వాక్యం బోధిస్తుంది (ఎఫెసీయులకు 2:8, 9 చూడు). అదే సమయంలో దేవుని కృప ఆయనయందు విధేయులైన వారికి మాత్రమే విస్తరింపబడినదని వాక్యం బోధిస్తుంది. "తనకు విధేయులైన వారికందరికి నిత్యరక్షణకు ప్రభువు కారకుడాయెను" అని హెబ్రీ గ్రంథకర్త వ్రాస్తున్నాడు (హెబ్రీయులకు 5:9). "కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండను" (యోహాను 3:36బి) అని యేసు చెప్తున్నారు. విధేయత ద్వారా మనం *విశ్వాసమును* వ్యక్తపరుస్తాం (యాకోబు 2:14-26 చూడు), అలాగే విధేయత ద్వారానే మనం మన *ప్రేమను* వ్యక్తపరుస్తున్నాము (యోహాను 14:15 చూడు). నిజమైన *జ్ఞానము* విధేయత ద్వారానే వెల్లడి అవుతుందని వాక్యం తెలియజేస్తుంది. యేసు మాటలను విని వాటి చొప్పున *చేయువాడే* జ్ఞానముగలవాడు (మత్తయి 7:24). కాబట్టి విధేయతకు ప్రత్యామ్నాయమేదీ లేదు.

### మాటలు ప్రత్యామ్నాయం కాదు (7:21-23)

**సూత్రము (21 వచనం)**

విధేయతకు *మాటలు* ప్రత్యామ్నాయం కాదని 21 నుండి 23 వచనాలలో చూస్తాం. యేసు ఈలాగు ప్రారంభిస్తున్నారు, "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును" (21 వచనం). దీనికి కొన్ని వచనములకు ముందు యేసు ఇరుకు ద్వారమున ప్రవేశించుటను గురించి ప్రస్తావిస్తున్నారు. ఇక్కడ ఆయన రాజ్యములో ప్రవేశించుటను గురించి ప్రస్తావిస్తున్నారు. సన్నవి, ఇరుకైన ద్వారము ద్వారానే మనము రాజ్యములో ప్రవేశిస్తాం. మనము ఆ ద్వారము గుండా ప్రవేశించి, రాజ్యములో ఎలా ప్రవేశిస్తాం? *పరలోకమందున్న* తండ్రి చిత్త ప్రకారం చేయుట ద్వారానే మనం *పరలోక* రాజ్యములో ప్రవేశించగలం.

యేసుని ప్రసంగంలో ప్రత్యేకించి ఈ సందర్భంలో "రాజ్యము" అనే పదం యూదులు ఎదురు చూస్తున్న మెస్సీయా రాజ్యమును సూచిస్తుంది. ఈ రాజ్యమును గూర్చిన లేఖనములు సంఘ స్థాపనతో నెరవేరాయి.[1] దీనిని బట్టి దేవుని చిత్తానుసారముగా చేయనివాడు సంఘములో సభ్యుడు కానేరడు అన్న విషయం స్పష్టమవుతుంది.[2] ప్రసంగం ముగింపుకు వస్తుండగా యేసు తన బోధను తీర్పు దినమువైపు మళ్ళించారు (22, 23 వచనాలు). కాబట్టి 21వ వచన సమయంలో యేసు మనసులో పరలోక రాజ్యము ఉంది. దేవుని చిత్తం చేయకుండా ఎవరూ దేవుని రాజ్యములో ప్రవేశింపలేరు.

యేసు చెప్తున్న విషయాన్ని మరోసారి గమనిద్దాం. మాటలు విధేయతకు ప్రత్యామ్నాయం కాదు. కొందరు ఆయన్ను "ప్రభువు" అని పిలిచారు. ఇక్కడ "ప్రభువు" (*kurios*) అనే మాట దైవికమైన హోదాను సూచిస్తుంది.[3] ఆది సంఘంలోనివారు "యేసు ప్రభువు" అని ఒప్పుకునేవారు (1 కొరింథీయులకు 12:3 చూడు). ఈ వాక్యం భాగంలో చెప్పబడినవారు ఆయన్ను "ప్రభువు" అని పిలుచుటలేదు గాని, ఆయన్ను "ప్రభువా, ప్రభువా" అని పిలుస్తున్నారు. ఇది ఉత్సాహతను, ఆసక్తిని సూచిస్తుంది. ఇది హర్షణీయమే అయినా, "ప్రభువా" అని పిలిచినంత మాత్రాన ఆయన్ను హృదయంలో ప్రభువుగా *ఏర్పరచుకున్నట్లు* కాదు. ఆయనకు విధేయత చూపించినట్లు కాదు, దయ్యములు ఆయన్ను "దేవుని పరిశుద్ధుడవని" గుర్తించాయి (మార్కు 1:24; యాకోబు 2:19 చూడు); అవి ఒప్పుకున్నాగాని, అవి దయ్యములే.

యేసును ప్రభువని ఒప్పుకొనేవారందరూ ఆయన ఆజ్ఞలను తప్పనిసరిగా గైకొనాలి. తరువాత భాగంలో (24–27 వచనాలు), యేసుని మాటల ద్వారా దేవుని చిత్తాన్ని మనం గుర్తించగలం (యోహాను 8:28; 12:49, 50 చూడు). దేవుడు మనలను ఏంచేయాలని ఆశిస్తున్నాడో వాటిని చేయుటకు మన జీవితాలను సమర్పించుకోవాలి. లూకాలోని దీని సమాంతర వాక్యంలో యేసు ఈ విధంగా అడుగుతున్నారు, "నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక – ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు?" (లూకా 6:46).

దేవుని చిత్తాన్ని చేయుట గురించి చెప్తున్నప్పుడు మనం పరిపూర్ణమైన విధేయత గురించి చెప్పడం లేదు. ఏ వ్యక్తీ కూడ పరిపూర్ణంగా విధేయతను చూపలేడు (1 యోహాను 1:8 చూడు). కొండమీది ప్రసంగంలోని సత్యములను గురించిన విషయంలో నా తప్పిదములను పలుమార్లు నేను ఒప్పుకున్నాను. అలా అయితే, దేవుని చిత్తమును చేయుట యొక్క భావము ఏమిటి? దేవుని చిత్తము చేయుట అనేది కార్యము కంటే వైఖరి ముఖ్యము. "దేవుడు ఏం చేయమంటే ఆ పనిని నేను చేస్తాను" అన్న వైఖరి ముఖ్యం. మన శక్తి కొలది మనం దేవుని చిత్తాన్ని చేయగలగాలి. అటువంటి సమర్పణ అవసరం. జె. డబ్ల్యూ. మెక్‌గార్వే ఈ విధంగా వ్రాస్తున్నాడు, "మన శారీరక బలహీనతలు, అలాగే మన రోజూవారే పాపముల క్షమాపణకై తగ్గింపు స్వభావముల మధ్య మన శక్తికొలది విధేయత చూపించడం ద్వారా ఎప్పుడైన దేవుని కృపను పొందావా [మత్తయి 6:12; అపొస్తలుల కార్యములు 8:22; 1 యోహాను 1:9 చూడు]."[4]

## న్యాయ విమర్శ దృశ్యం (22, 23 వచనాలు)

ఇటువంటి సమర్పణలేనివారి సంగతి ఏంటి? డి. మార్టిన్ లాయిడ్ జోన్స్ యిలా చెప్తున్నాడు "ఇటువంటి భయానక … మాటలు ఎవరూ, ఎప్పుడూ ఈ లోకంలో చెప్పియుండలేదు"[5]: 22 మరియు 23 వచనాల్లోని ఈ మాటలు నా మట్టుకైతే విచారకరమైనవి.

"ఆ దినమందు అనేకులు నన్ను చూచి, …" (22ఎ వచనం) అన్న మాటలతో ఇది ఆరంభమవుతుంది. "ఆ దినము" అనేది క్రీస్తు తిరిగి వచ్చి ప్రజలందరిని న్యాయ విమర్శ చేయు దినమును సూచిస్తుంది (2 థెస్సలొనీకయులకు 1:7–10; 2 తిమోతి 1:12; 4:8 చూడు). "ఆ దినమందు *అనేకులు* నన్ను చూచి …" అని యేసు చెప్తున్నారు (నొక్కి చెప్పింది చేర్చబడింది). ఈ "అనేకులు" నాశనమునకు దారితీయు విశాల మార్గంలో ఉన్నారు (మత్తయి 7:13); అయితే, అనేకమందికి తాము ఈ మార్గంలోనున్నామని తెలియదు. దాని ఫలితంగా, తీర్పు దినమున "అనేకమంది" ప్రభువు తమ్మును అంగీకరింపవలసిందేననుకుంటారు.

మరోసారి యేసు మాటలను గమనించండి: “ఆ దినమందు అనేకులు నన్ను చూచి” (నొక్కి చెప్పింది చేర్చబడింది). తీర్పు నిమిత్తం మనమందరమూ సింహాసనం ఎదుట నిలువబడిన తరువాత, సింహాసనంపైన కూర్చుని, మన గమ్యములను నిర్దేశించేది యేసు ప్రభువే! తరువాత ఆయన ఈ మాటలు అంటున్నారు,

> తన మహిమతో మనుష్యకుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడైయుండును. అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగుచేయబడుదురు; గొల్లవాడు మేకలలోనుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలువబెట్టును (మత్తయి 25:31-33).

ఆ ప్రసంగ సమయంలో యేసు కొండమీద కూర్చుని యున్నారు. కాని ఒక రోజున ఆయన తన సింహాసనము మీద కూర్చుంటారు. తన ప్రసంగ సమయంలో ప్రజలు ఆయన బోధను లేదా ఆయన్ను అంగీకరించాలా వద్దా అని ఆలోచించారు, కాని, “ఆ దినమున” ఆయన వారిని అంగీకరించాలా వద్దా అని ఆలోచిస్తాడు.

యేసు తన మాటలను యిలా కొనసాగిస్తున్నారు, “ఆ దినమందు అనేకులు నన్ను చూచి – ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు” (22 వచనం). ఈ మాటలు చెప్పబడిన కాలం అద్భుతముల కాలం. ఇది యేసు పరిచర్యలో ఆరంభమై, అపొస్తలుల కాలమంతయూ కొనసాగింది. ఈ సమయంలోనే ప్రజలు ప్రవచించారు, దయ్యములను వెళ్ళగొట్టారు, ఇతర అద్భుత వరములను ప్రదర్శించారు (మార్కు 16:17, 18; అపొస్తలుల కార్యములు 2:43; 13:1 చూడు).

యేసు ప్రస్తావించినవారిచేత ఈ కార్యములన్ని నిజానికి చేయబడెనా? వారు యేసు కాలంలో, అలాగే అపొస్తలుల కాలంలో జీవించినట్టయితే వారు చేసియుంటారు. ఉదాహరణకు, కొండ ప్రాంతంలో యేసు మాటలు వింటున్న వారిలో యూదా కూడ ఉన్నాడు. ఇతర అపొస్తలుల వలె యూదాకు కూడ అద్భుతములు చేయగల శక్తి ఇయ్యబడింది (మత్తయి 10:1-4 చూడు). అలాగే ఒక అపొస్తలుడు తన శిష్యునికి హస్త నిక్షేపణం ద్వారా అద్భుతములు చేయగల వరమునిచ్చుటను (అపొస్తలుల కార్యములు 8:18 చూడు) మరియు తరువాత అతడు ప్రభువుకు అవిధేయుడవ్వడాన్ని నేనూహించగలను. 1 కొరింథీయులకు 13లో ప్రవచనా వరం కలిగియుండి కూడ ప్రేమలేకుండగాయుండే అవకాశముందని పౌలు తెలియజేస్తున్నాడు (2 వచనం).

అద్భుతములు చేయగల శక్తిని కలిగియున్నాడంటే ఆ వ్యక్తి దేవునికి ఇష్టుడై ఉన్నాడని కాదు. పాత నిబంధనలో దేవుడు బిలాముతో మాట్లాడి, అతడి నోట తన మాటలను యుంచాడు (సంఖ్యాకాండము 22:9, 35, 38 చూడు), కాని బిలాము “దుర్నీతివలన కలుగు బహుమానమును ప్రేమించెను” (2 పేతురు 2:15). క్రొత్త నిబంధనలో, కొరింథులోని సంఘస్థులు అన్ని తలాంతులను కలిగియుండి, వాటిలో ఏదియు కొదువలేనివారిగా ఉన్నారని పౌలు చేత కొనియాడబడ్డారు (1 కొరింథీయులకు 1:7; 12:1, 4-11 చూడు), కానీ ఈ సంఘం ఆత్మీయంగా అనేకమైన సమస్యలచేత చిక్కుకునియున్నది.

మత్తయి 7:22లో చెప్పబడినవారు తాము అద్భుతములను చేశామని సాతానుడిచేత మోసగింపబడే అవాశం కూడా ఉంది. మనం ముందుగా చెప్పుకున్నట్లే, "అనేకమైన అబద్ధ ప్రవక్తలు" బయలుదేరతారు (మత్తయి 24:11). "ధర్మవిరోధి" గురించి పౌలు తెలియజేస్తూ, "... వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోనూ, నానా విధములైన సూచక క్రియలతోనూ, మహాత్కార్యములతోనూ" అనుసరించియుండును (2 థెస్సలొనీకయులకు 2:9) అని తెలియజేస్తున్నాడు. అద్భుతములు చేయు శక్తిని కలిగియుండు విషయములో సాతానుడి చేత ఒకరు మోసగింపబడుటను గురించి హెచ్. లియో బోల్స్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు. "ప్రజలు మోసగింపబడుతూ జీవిస్తున్నారు, మోసగింపబడుతూ చనిపోతున్నారు, మోగింపబడి దేవుని యెదుట తీర్పులో నిలువబడతారు."[6]

మన వాక్యభాగంలో చెప్పబడినవారు తాము చేసినవన్నీ చెప్పియుంటారు లేదా వారు చేసియుండకపోవచ్చు. ఏదేమైనా వారు యేసు నామములో ఎన్నో గొప్ప పనులు చేశామని, అందునుబట్టి వారికి ప్రత్యేక మర్యాద జరుగుతుందని వారు భావించియుంటారు. కాని వారి మాటల్లో అవిధేయత ఉంది. ఇది పరిసయ్యుడు తాను ఎంత గొప్పవాడో దేవునికి విన్నవించిన ప్రార్థనను గుర్తుచేస్తుంది, "దేవా – నేను చోరులును అన్యాయస్థులును, వ్యభిచారులునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను" (లూకా 18:11, 12).

దీనిని మనకు అన్వయించుకుంటే, న్యాయ విమర్శ దినమున ఒక వ్యక్తి "ప్రభువా, నేను సంఘంలోని ప్రతి ఆరాధనకు క్రమం తప్పకుండా హాజరయ్యాను గదా! నైతికంగా మంచి జీవితాన్ని జీవించాను గదా. నీ నామములో ఎంతో మందికి సహాయం చేశాను గదా!" అని ఒకరు అనవచ్చు. ఇది నన్ను ఆందోళనకు గురి చేస్తుంది. దీనినే ఒక సువార్తికుడు ఇలా చెప్పవచ్చు – "ప్రభువా, ఇన్ని సంవత్సరములు నీకు నమ్మకముగా నేను బోధించలేదా? లెక్కలేనన్ని బైబిలు క్లాసులు బోధించలేదా? ఎన్నో మతపర రచనలు చేయలేదా? నీ నామములో అనేకమందికి నేను ఆత్మీయంగా సలహాలు ఇవ్వలేదా?"[7] ఈ పనులన్నీ అభినందించదగ్గవే, కానీ ఇవేవీ దేవునితో మన సంబంధాన్ని పటిష్టం చేయలేవు.

అత్యంత విచారకరమైన వచనానికి రంగం అంతా సిద్ధం అయింది. "అప్పుడు – నేను మిమ్మును ఎన్నడు ఎరుగను; అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొండని వారితో చెప్పుదును" (23 వచనం). "చెప్పుదును" ("declare") (*homolegeo*) అన్న మాట అప్పుడప్పుడు "ఒప్పుకోవడం" (మత్తయి 10:32లో వలె) అన్న అర్థంతో ఉపయోగించబడింది.[8] "ఈ సందర్భంలో ఇది చట్టపరమైన విషయాన్ని ప్రకటించుట అను అర్థాన్నిస్తుంది"[9] సింహాసనము మీద కూర్చున్న వాని భయానక తీర్పు ఇది.

తీర్పు అంటే ఏమిటి? మొదటిగా, "నిన్ను నేను ఎరుగను" అంటే దీనర్థం, వారి పుట్టుపూర్వోత్తరాలు, ఉనికి, వారు ఏంచేశారన్న విషయాలు దేవునికి తెలియదని కాదు. బైబిలులో "ఎరుగుట" అను పదం సాధారణంగా సంబంధ బాంధవ్యమును సూచిస్తుంది.[10] పాత నిబంధనలో "భూమి మీది సకల వంశములలోను మిమ్మును మాత్రమే నేను ఎరిగియున్నాను" (ఆమోసు 3:2ఎ; KJV) అని దేవుడు ఇశ్రాయేలుతో చెప్తున్నాడు. క్రొత్త నిబంధనలో, "ఒకడు దేవుని ప్రేమించినయెడల అతడు దేవునికి ఎరుకైనవాడే" (1 కొరింథీయులకు 8:3) అని పౌలు చెప్తున్నాడు. అలాగే "ప్రభువు తన వారిని ఎరుగును"

(2 తిమోతి 2:19). నాశనముకై తీర్పు తీర్చబడినవారు తనవారు కాదని, వారితో తనకు రక్షణా సంబంధం లేదని యేసు చెప్తున్నారు. "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను" అన్న మాట ప్రకారం, వారు తాము దేవుని పిల్లలమని తలంచుకున్నాగాని వాక్య ప్రకారం వారు ఎన్నడూ క్రైస్తవులుగా ఉండలేదని స్పష్టం అవుతుంది.

యేసు తరువాత ఈ హృదయ విదారకమైన మాటలు చెప్తున్నారు: "అక్రమము చేయువారాలా, నా యొద్దనుండి పోండి."[11] తీర్పు దినమున యేసు తనకు ఎడమవైపున ఉన్నవారిని చూచి, "శపింపబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని, వాని దూతలకును సిద్ధపర్చబడిన నిత్యాగ్నిలోనికి పోండి" (మత్తయి 25:41). తరువాత, "మీరు నిత్య శిక్షకు పోవుదురు." "వారు ఆయన సముఖమునుండియు ఆయన ప్రభావమందలి మహిమనుండియు పారద్రోలబడుదురు" (మత్తయి 25:46ఎ; 2 థెస్సలొనీకయులకు 1:9).

యేసు వీరిని "అక్రమము చేయువారిగా" పిలుస్తున్నాడు.[12] "దుష్టునికై పనిచేయువారు" అని ఫిలిప్స్ తర్జుమాలో ఇయ్యబడింది. వీరు "దుష్టలని" పిలువబడిన మనుష్యులు కాదు. వారు మతపర మనుష్యులే. వారి మత కార్యములయందు వారు నిశ్చయతతో పనిచేసినవారే. వారు దేవుని పని చేస్తున్నానుమకున్నారు. అయితే వారందుకు "అక్రమము చేయువారిగా" పిలువబడ్డారు? కొన్ని మంచి పనులు చేస్తే పరలోకం వెళ్ళిపోవచ్చునని వారు అనుకున్నారు. ఆ మంచి పనులు కూడ "యేసు నామములో" చేస్తే దేవుని పిల్లలమై పోవచ్చునని వారు అనుకున్నారు. వారు చేసే ఆ కొన్ని మంచి పనులే పరలోకంలో తమకు చోటు సంపాదించి పెడతాయని వారు అనుకున్నారు. అయితే వారు పరలోకమందున్న తండ్రి చిత్త ప్రకారం వాటిని చేయలేదని యేసు తెలియజేస్తున్నారు. ఒక విధంగా చెప్పాలంటే, వారు వాక్య ప్రకారం గాక, తమ మనస్సుకు ఇష్టం వచ్చిన ప్రకారం నడుచుకున్నారు. కాబట్టి దేవుని దృష్టిలో వారు "అక్రమము" చేయువారు – దేవుని చట్టానికి వెతిరేకులు. మరోసారి గుర్తు చేస్తున్నాను. మాటలు విధేయతకు ప్రత్యామ్నాయం కాదు.

నన్ను అపార్థం చేసుకోకండి, యేసును ప్రభువుగా ఒప్పుకోవడం అవసరమైనది. పౌలు యిలా వ్రాస్తున్నాడు, "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు" (రోమీయులకు 10:9). "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి ఎదుట నేను వానిని ఒప్పుకొందును" (మత్తయి 10:32) అని యేసు చెప్తున్నారు. అలాగాక, తండ్రి చిత్తప్రకారం చేయుటకు తీర్మానించుకొనకయున్న మీ ఒప్పుకోలు కేవలం "ప్రభువా" అని యేసును పిలిస్తే, అది నిష్ప్రయోజనం. మన *జీవితం,* *పెదవులు* రెండూ ఆయనకు సమర్పించబడాలి.

## వినుట ప్రత్యామ్నాయం కాదు (7:24–27)

**సూత్రము**

కేవలం వినడము విధేయతకు ప్రత్యామ్నాయం కాదని ప్రభువు స్పష్టం చేస్తున్నారు. కొండమీది ప్రసంగం ఆఖరు భాగంలో తన మాటలు విని వాటికి విధేయులైయుండువారి గురించి, అలాగే వాటికి అవిధేయులైయుండు వారి గురించి యేసు తెలియజేస్తున్నారు.

మొదటివారు కాల, కాలాతీత తుఫాను సమయంలో నిలిచి యుంటారని, రెండవ గుంపువారు నశింపజేయబడతారని ఆయన తెలియజేస్తున్నారు.

దేవుని వాక్యాన్ని వినడం ప్రాముఖ్యం. పాత నిబంధనలో "ఓ ఇశ్రాయేలు వినుము" అని మోషే ప్రజలను ప్రోత్సహించాడు (ద్వితీయోపదేశకాండము 6:4). క్రొత్త నిబంధనలో "చెవిగలవాడు వినును గాక" అన్న మాట కనబడుతుంది (మత్తయి 11:15; చూడు 13:9, 43; మార్కు 4:9, 43; 7:16; లూకా 8:8; 14:35). "వినుట వలన విశ్వాసం కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" (రోమీయులకు 10:17) అని పౌలు చెప్తున్నాడు. కేవలం దేవుని వాక్యాన్ని వినడం, దాన్ని అర్థం చేసుకోవడం మాత్రమే సరిపోదు. విత్తువాని ఉపమానంలో (లూకా 8:4–15), నాలుగు రకాల ప్రజలు దేవుని వాక్యాన్ని విన్నారు (12–15 వచనాలు) – కాని ఆ నాలుగు రకాలైన వారిలో ఒకరకమైన వారే ఫలించారు (8, 15 వచనాలు).

విని ఏమియు స్పందించకుండా యుంటే అది నిష్ఫలం. దీనివలన లాభంలేదు. ఆత్మీయంగా చెప్పాలంటే ఇది ఫలభరితమునకు వ్యతిరేకము. ఇది ఆత్మను నశింపజేస్తుంది. ఆర్. డబ్ల్యూ. స్టాట్ యిలా వ్రాస్తున్నాడు, "చదువుటకు భయంకర గ్రంథం బైబిలు"[13]; ఏ. టి. రాబర్ట్సన్ యిలా వ్రాస్తున్నాడు, "కేవలం వాక్యములను వినడం భయంకర పని"[14] – మనం విని, చదివి కూడ అందుకు ఏమీ చేయలేకపోతున్నామంటే అది భయంకరం. మనం నేర్చుకోవాలి, *చేయాలి.*

**జ్ఞానవంతుడైన నిర్మాణకుడు (24, 25 వచనాలు)**

యేసు ఈ విషయాన్ని ఇద్దరు నిర్మాణకుల ఉపమానముతో నొక్కి చెప్తున్నారు. "జ్ఞానవంతుడు తన ఇంటిని రాతిపై కట్టాడు ..." అన్న చిన్న పిల్లల పాట చాలా ప్రాచుర్యం చెందింది. మొదటిగా యేసు జ్ఞానవంతుడైన నిర్మాణకుని గురించి మాట్లాడుతున్నారు, "కాబట్టి ఈ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును" (మత్తయి 7:24). "బుద్ధిమంతుడు" (*phronimos*) అన్న మాటకు "వివేకముగల, ఆలోచనగలవాడు" అని అర్థం.[15]

"ఈ నా మాటలు" అనేవి ప్రత్యేకించి కొండమీది ప్రసంగపు మాటలనే సూచిస్తున్నా గాని, సాధారణంగా ఆయన పలికిన మాటలన్నిటికి దీనిని వర్తింపజేయవచ్చు. "నన్ను నిరాకరించి నా మాటలను అంగీరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48) అని యేసు యూదా అధికారులతో అన్నాడు. ప్రభువు చేత ప్రేరేపించబడిన ఆయన అపొస్తలుల మాటలకు కూడ ఈ అన్వయింపు వర్తిస్తుంది. యేసు మరణమునకు ముందు, ఆదరణకర్తను పంపిస్తానని ఆయన తన శిష్యులకు వాగ్దానం చేశాడు (యోహాను 14:16, 17), ఆయన ప్రభువు బోధించిన సంగతులన్నిటిని వారికి జ్ఞాపకం చేయును (26 వచనం). క్రొత్త నిబంధన అంతయూ కూడ "యేసు క్రీస్తు క్రొత్త నిబంధనగా" పిలువబడుతుంది. క్రీస్తు మాటలను అనుసరించడం అంటే క్రొత్త నిబంధన అంతటినీ అనుసరించడం. ఈ పని చేసినవారు బండమీద తన ఇంటిని కట్టుకొన్న బుద్ధిమంతుని వంటివారు.

ఏ నిర్మాణం కూడ పునాదికంటె గట్టిగా ఉండదు. కొండ రాళ్ళతో ఉన్న పాలస్తీనాలో

అనేక బండరాళ్ళు కనబడుతుంటాయి. కాబట్టి ఒక మంచి బండపై ఇల్లు కట్టడం పెద్ద కష్టమేమీ కాదు. ఒకవేళ అవసరమగు రీతిలో బండ దొరకకపోతే, అక్కడివారు తవ్వుతారు. మైదానమందలి ప్రసంగంలో తన మాట ప్రకారం చేయువాడు “లోతుగా త్రవ్వి, బండమీద పునాది వేసినవాని పోలియుండును” (లూకా 6:48ఎ) అని యేసు చెప్తున్నారు.

“వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ ఇంటిమీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు” (మత్తయి 7:25) అని యేసు కొనసాగిస్తున్నారు. పైనుండి వర్షం, క్రిందినుండి వరదలు, ప్రక్కనుండి గాలి ఆ ఇంటిని కొట్టాయి. ఈ సన్నివేశాన్ని అర్థం చేసుకోవాలంటే పాలస్తీనా పరిస్థితులను గమనించాలి. ఈ ప్రాంతం సంవత్సరమంతా పొడిగా ఉంటుంది. ఇక్కడ కనుమ ప్రాంతాలు కూడ పొడిగా ఉంటాయి. వీటి అడుగ భాగంలో ఇసుక ఉంటుంది. వర్షాకాలంలో అధిక వర్షాలు వచ్చినప్పుడు అది ఈ కనుమల గుండా పారి తన దారిలోనున్న సమస్తాన్నీ తుడసిపెట్టుకు పోతుంది.[16] ఈ సందేశాన్ని అర్థం చేసుకోవాలంటే ఈ సందర్భాన్ని ఒకసారి ఊహించండి. వర్షం ధారాపాతంగా కురుస్తుంది. గాలులు వీసున్తన్నాయి, వరద నీటి అలలు ఇంటిని కొడుతున్నాయి![17]

“ఒక్క నిమిషం ఇతడు బుద్ధిమంతుడైన నిర్మాణకుడు గదా! ఇతడు విని అందుకు విధేయుడయ్యాడు గదా. అయితే బుద్ధిహీనుల, అవిధేయులవలె ఇతని ఇంటి మీదికి తుఫాను రావడమేమింటి?” అని ఒకరు అనవచ్చు. అవును, యేసును అనుసరించుటకు తిరస్కరించినవారి వలె అయన్ను అనుసరించే విధేయులు కూడ ఈ తుఫాను బారిన పడతారు.

ఈ లోకంలో తుఫానులెన్నో ఉన్నాయి. మన జీవితాలలో అనారోగ్యం, నిరాశ, నిస్పృహ, దుఃఖం, వ్యతిరేకత, హింస వంటివెన్నో ఎదురవుతాయి. వయసు మీద పడడం, మరణమునకు దగ్గరవడం వంటివి మనలను భయపెడతాయి. ఈ లోకంలోని శోధనలకంటే, అంత్య తీర్పు దినమున గొప్ప పరీక్ష ఉంటుంది (22, 23 వచనాలు). ఈ వచనముల ముందున్న వచనాలను బట్టి యేసు మనసులో ఇదే విషయం ఉంది. వాక్యం యిలా చెబుతుంది ...

> మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను (రోమీయులకు 14:12).
>
> ... మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును (2 కొరింథీయులకు 5:10).
>
> మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును (హెబ్రీయులకు 9:27).

వర్షము, వరదలు, గాలిచేత కొట్టబడినప్పుడు బుద్ధిమంతుని ఇంటికి ఏమయింది? “దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు” (మత్తయి 7:25బి). ఇది బలమైన పునాది మీద కట్టబడింది కాబట్టి ఇది నిలబడింది. మన జీవితాలు కూడ బలమైన పునాది మీదనే కట్టబడాలి (1 యోహాను 2:17 చూడు).

బుద్ధిమంతుడు తన ఇంటిని “ఒక బండ” మీద కట్టాడని యేసు చెప్పలేదు గాని, “బండమీద”

కట్టాడని ఆయన చెప్పారు.[18] ప్రభువు తనను తాను బండగా పరిచయం చేసుకుంటున్నాడు (1 కొరింథీయులకు 3:11 చూడు). యేసు ముఖ్యంగా చెప్పాలనుకుంటున్నది ఇది కాదు గాని,[19] ఆయన మాటలను విని, దాని ప్రకారం చేయుట ద్వారా బండమీద తన ఇంటిని కట్టుకొనివాని గురించి యేసు ముఖ్యముగా చెప్పదలిచారు. వాక్యములో ఆయన బోధను విని సంతోషపడడం కాదు మనం చేయవలసింది. దానికి మన కార్యరూపంలో ప్రతిస్పందించాలి. ప్రభువు చెప్పిన వాటి గురించి బోధించడం మాత్రం సరిపోదు దానిని ఆచరణలో పెట్టడం ముఖ్యం. మనం ప్రభువుకు లోబడియుండాలి. ఈ విధంగా మనమాయన వాక్యాన్ని క్షుణ్ణంగా ఎరిగియుండగలం. తద్వారా మనమాయన్ను సంతోషపరచగలం.

రెండు రకాల నిర్మాణకులను గురించిన చిన్న పిల్లల పాటలో ఆఖరి వచనం ఈ విధంగా ఉంటుంది:

> కాబట్టి ప్రభువైన యేసు క్రీస్తు మీద నీ ఇల్లు కట్టుకో ... అప్పుడు ఆశీర్వాదాలు క్రిందకు దిగి వస్తాయి.
> మన ప్రార్థన పైకి వెళ్ళే కొద్దీ ఆశీర్వాదాలు క్రిందకు దిగి వస్తాయి ...[20]

చిన్న పిల్లలతో కలిసి ఈ పాటను పాడేటప్పుడు ఇద్దరు నిర్మాణకులు గురించి యేసు చెప్పిన విషయాలను వారికి వివరించి, వారికి క్రొత్త పదాలతో పాటను నేర్పాను.

> కాబట్టి మీ జీవితాలను దేవుని వాక్యం పై కట్టండి అప్పుడు ఆశీర్వాదాలు క్రిందకు దిగి వస్తాయి.
> మనం ఆయన చిత్తాన్ని చేసే కొద్దీ ఆయన ఆశీర్వాదాలు క్రిందకు దిగి వస్తాయి ...[21]

**బుద్ధిహీనుడైన నిర్మాణకుడు (26, 27 వచనాలు)**

26 వచనంలో యేసు తన బోధను బుద్ధిహీనుడైన నిర్మాణకుని వైపు మళ్ళిస్తున్నాడు: "మరియు ఈ నా మాటలు విని వాటి చొప్పున చేయని ప్రతివాడు ఇసుక మీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును" (26 వచనం). "బుద్ధిహీనుడు" (*moros*) అన్న మాటనుండే "moron" (మోరేన్) అన్న పదం వచ్చింది. దీనికి "సోమరి, చురుకు లేని, తెలివిలేని, బుద్ధిహీనుడు" అన్న అర్థాలున్నాయి.[22]

ఇల్లు కట్టుటను గురించిన ఉపమానమును గురించి మనం చర్చిస్తున్నప్పుడు ఇంటి నిర్మాణ విధానం మరియు నిర్మాణపు సామాగ్రిని గురించి కొంత అవగాహన కలిగియుండడం మంచిదిగా తోస్తుంది (1 కొరింథీయులకు 3:12, 13 చూడు). ఈ రెండు ఇళ్ళకు ఉన్న ఏకైక తేడా వీటి పునాదులే! ఈ రెండు ఇళ్ళలోనూ ఒకేమాదిరియైన నేల ఉండియుండచ్చు. వాటి నిర్మాణాల్లో ఒకే రకమైన సామాగ్రిని వాడియుంటారు. వాటి నిర్మాణం కూడ ఒకేలా యుండి ఉంటుంది. తుఫాను వచ్చినప్పుడు రెండింటి మీద ఒకే ప్రభావం ఉండేలా ఇవి రెండూ ఒకే స్థలంలో కట్టబడియుంటాయి. అయితే ఉన్న ఏకైక వ్యత్యాసం పునాది. బుద్ధిమంతుడు బండమీద పునాది వేస్తే, బుద్ధిహీనుడు ఇసుక మీద పునాది వేశాడు.

"ఇసుక మీద ఇల్లు కట్టుకునే బుద్ధిహీనులు ఎవరూ ఉండరు కదా" అని కొంతమంది సందేహం వెల్లబుచ్చవచ్చు. నిజానికి అనేక కట్టడములు సరియైన పునాది లేకుండగానే నిర్మించబడుతున్నాయి. దీనికి ఉదాహరణగా పీసా టవర్‌ను (tower Pisa) చెప్పవచ్చు.[23]

ఇది రాళ్ళముక్కలున్న నేలపై నిర్మించబడింది. మొదట్లో ఇది వంగినట్టుండేది కాదు, ఈనాడు, ఇది కూలిపోకుండా మరింత వంగకుండా ఎన్నో కోట్లాది డబ్బును ఖర్చుపెడుతున్నారు. ప్రభువు యొక్క మనసులో నిజానికి ఇంటి నిర్మాణం లేదు. ఆయన ఇంటి నిర్మాణం గురించి ఆలోచించుట లేదు గాని, జీవితాలను నిర్మించుట గురించి ఆలోచిస్తున్నారు. విచారకరమైన సంగతి ఏమిటంటే, ఈనాడు అనేక మంది బుద్ధిహీనుడైన కట్టువానివలె నుండుటకు పోటిపడుతున్నారు. ఎటువంటి సిద్ధపాటు లేకుండానే ప్రజలు పెళ్ళికి సిద్ధమైపోతున్నారు. ఎటువంటి ముందు జాగ్రత్త లేకుండానే ఆర్థికపర కార్యకలాపాలకు సిద్ధమైపోతున్నారు. దురదృష్టవశాత్తు, ఇది మతపర విషయాల్లోనూ నిజమవుతుంది. అనేకమంది బండమీద తమ జీవితాలను స్థిరంగా కట్టుకోకుండానే తాత్కాలిక ఆత్మీయ ఉన్నతిని పొందాలని తమ సమయాన్ని, శక్తిని వెచ్చిస్తున్నారు.

బుద్ధిహీనుడైన నిర్మాణకుడు బలమైన పునాది గురించి పట్టించుకోకపోవడం వలన బుద్ధిమంతుని ఇంటికంటె తన ఇంటి నిర్మాణం త్వరగానే అయిపోయి ఉంటుంది. త్వరగా ముగించి, తన ఇంటిలోనికి తన కుటుంబంతో సహా దిగి, తన ఇంటి ప్రక్కనున్నవాని చూచి, "హాహా! నీ ఇల్లు కంటే నా ఇల్లు ఎంత త్వరగా అయిపోయిందో చూశావా, నీ దానిలో సగం రాజులే పట్టింది" అని ఎగతాళి చేసి ఉంటాడు. కానీ, "వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను, అప్పుడది కూలబడెను; దాని పాటు గొప్పది" (మత్తయి 7:27).[24] ఆత్మీయంగా చెప్పాలంటే, ఈ నాశనం జీవితంలో శోధనలనే తుఫానులు వచ్చినప్పుడు ప్రారంభమవుతుంది, కాని, పూర్తి నాశనం తీర్పు దినమున ఉంటుంది. మన జీవితంలోని తుఫానులను ఎదుర్కొనుటకు కొంతమంది ఆశ్రయాలను ఏర్పాటు చేసుకుంటారు, కాని ఆ అంత్య దినమున మానవ నిర్మితమైన ఏ రక్షణ అయినా ధ్వసం చేయబడుతుంది. దేవుని సింహాసనం ముందు అందరూ నిరాయుధులై నిలువబడతారు. "ఈ దినమున సిద్ధపడని వారందరూ కూలిపోతారు. వారి పాటు ఎంతో గొప్పదని" యేసు తన ప్రసంగాన్ని ఇంతటితో ముగిస్తున్నారు. మంచి సున్నితమైన మాటలను ఆయన చెప్పుటలేదు గాని, *కఠినమైన* పదాలను ఆయన చెపుతున్నారు.

యేసు సందేశాన్ని అపార్థం చేసుకునే ఆస్కారం లేదు: ఆయన చిత్తాన్ని వినడం, నేర్చుకోవడం ముఖ్యం కాదు గాని; దాన్ని *చేయడం* ముఖ్యం. బోల్స్ ఈ విధంగా వ్రాస్తున్నాడు, "*విని* చేయక *పోవడం* కంటే హీనము మరొకటి లేదు, ఊరికే వినడం వలన మనం అపరాధులుగా మిగిలిపోతాం. ఎక్కువగా వినే వ్యక్తి ఆ మాటలకు విధేయునిగా ఉండకపోవడంవలన అతడు మరింత అపరాధిగా తీర్చబడతాడు"[25] (యాకోబు 4:17ను చూడు). మనము పరిపూర్ణంగా విధేయతను కనబరచలేమని మరోసారి స్పష్టం చేస్తున్నాను. కానీ, మన సంపూర్ణ సామర్థ్యం కొలది దేవుని చిత్తాన్ని చేయుటకు మనలను మనం సమర్పించుకోవాలి. వినుట విధేయతకు ప్రత్యామ్నాయం కాదు.

## ముగింపు

కొండమీది ప్రసంగమును గురించిన అధ్యయన ముగింపునకు మనం వచ్చాము. ఈ ప్రసంగం గురించి ఆల్బర్ట్ బార్న్స్ ఈ విధంగా వ్రాస్తున్నాడు, "ఏ భాషలోనైనా ఇవ్వబడిన, వ్రాయబడిన ఏ చర్చలోనైనా దీని స్వచ్ఛతను, సత్యమును, సౌందర్యమును, ఘనతను

పోల్చినప్పుడు దీనికి సాటియైనది మరొకటి కనబడదు."[26] ఈ అధ్యయనములో మీరు నాతో కలిసి సమయం గడిపినప్పుడు ఈ అభిప్రాయముతో మీరు కూడ ఏకీభవిస్తున్నారనుకుంటున్నాను.

ఈ ప్రసంగాన్ని మొదటిసారి విన్నవారి మీద ఇది ఎటువంటి ప్రభావాన్ని చూపిస్తుంది? "యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు[27] జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్య పడుచుండిరి" (మత్తయి 7:28) అని మత్తయి వ్రాస్తున్నాడు. ప్రభువును అనుసరించుటకు సమర్పించుకున్న శిష్యులకు ఆయన ఈ మాటలు ప్రత్యేకంగా చెబితే (5:1, 2 చూడు). ఆయన చుట్టు చేరిన జనసమూహములు కూడా ఈ మాటలు ఆలకించారు (4:25; 5:1; 7:28 చూడు). వీరు ఆయన బోధకు ఆశ్చర్యపడ్డారు. "ఆశ్చర్యపడుటకు" (*ekplesso*) గ్రీకులోని పదం చాలా గొప్ప పదం. దీనికి "తేరుకోలేని విధిగా కొట్టబడుట,"[28] "మాటలేని విధంగా ఉండిపోవడం,"[29] "విర్భాంతి పోవడం" (KJV) అని అర్థం.

యేసుని బోధకు జన సమూహములు ఎందుకు ఆశ్చర్యపడ్డారు? ఎందుకంటే, "ఆయన వారి శాస్త్రులవలె కాక అధికారము[30] గలవానివలె వారికి బోధించెను" (7:29). "ధర్మశాస్త్రమును భద్రపరచి, దాని మరో కాపీ వ్రాసి దానిని వివరించే నైపుణ్యంగల వారు శాస్త్రులు."[31] వారి బోధనలలో వారు రబ్బీ మూడవ రబ్బీ అధికారం గురించి చెప్తున్నాడు: "మూడవ రబ్బీ నాల్గవ రబ్బీ అధికారం గురించి చెప్తున్నాడు ..." యిలా సాగుతాయి వారి అధికార క్రమములు.[32] ఇటువంటి మాదిరి వ్యక్తుల చర్చలు యూదుల తాల్మడులో (Talmud) పొందుపర్చబడ్డాయి. రాబర్ట్‌సన్ వీటిని ఇలా వివరిస్తున్నాడు, "మానవ చరిత్రలో ఎదురయిన ప్రతి సమస్యపై పొసగని వ్యాఖ్యల నీచ వ్యాఖ్య సమాహారమిది."[33]

శాస్త్రుల వలె కాక, యేసు అధికారముగలవానిగా మాట్లాడారు (మత్తయి 28:18 చూడు). శాస్త్రులు అధికారము *చేత* మాట్లాడుతుంటే, యేసు అధికార*ముతో* మాట్లాడారు.[34] "ఇలా చెప్పబడింది" అని శాస్త్రులు చెప్తుంటే, "నేను మీతో చెప్పునదేమనగా" అని యేసు చెప్తున్నారు (మత్తయి 5:18, 20). "యేసు తన మాటల మీద తాను అధికారయుత నిశ్చయతను కలిగియున్నారు."[35]

కొంతమంది కొండమీది ప్రసంగం గొప్పతనాన్ని గుర్తిస్తారు కానీ, దాన్ని బోధించిన ప్రసంగి గొప్పతనాన్ని గుర్తించరు. ప్రసంగం యొక్క గొప్పతనం ప్రసంగి గొప్పతం పైనే ఆధారపడియుంటుంది. "కొండమీద రక్షకుడు లేకుండా కొండమీద ప్రసంగం ఉండదన్న "[36] సత్యాన్ని గర్తించకుండా కొంతమంది ప్రసంగంలోని విలువలకే ప్రాధాన్యతనిస్తుంటారు. యేసు ద్వారా మనకు బలము ఉంది (యోహాను 16:33; 1 యోహాను 5:4 చూడు). మనం తప్పుచేసినా గాని, యేసు ద్వారా మనం క్షమించబడుతున్నాం (ఎఫెసీయులకు 1:7 చూడు).

కాబట్టి, మనం ముగిస్తుండగా, మీ గమనాన్ని కొండమీద ప్రసంగం చేసిన వానివైపు మళ్ళించాలనుకుంటున్నాను. జన సమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడ్డారు. మీకు ఆశ్చర్యం వేసిందా? ఆ బోధను విన్న తరువాత ప్రజలు ఆయన్ను వెంబడించారు. మీ సంగతి ఏమిటి? ఇంత గొప్ప బోధను అధ్యయనం చేసిన తరువాత మీరు ఆయన్ను వెంబడించాలను కుంటున్నారా? ఆయన చిత్తాన్ని చేయుటకు మిమ్ములను మీరు సమర్పించుకున్నారా? ఆయనకు విధేయులైన వారు మాత్రమే ఆశీర్వదింపబడతారు. ఆయన మాటలు విని వాటి చొప్పున చేయువారే ఈ జీవితంలోని తుఫానులను ఎదుర్కొని నిలబడతారు.

## ఆఖరి మాట: కొండమీది ప్రసంగికుడు

కొంతమంది కొండమీది ప్రసంగం యొక్క గొప్పతనాన్ని గుర్తిస్తారు కానీ కొండమీది ప్రసంగి యొక్క గొప్పతనాన్ని గుర్తించరని ఈ పాఠములో నేర్చుకున్నాం. ప్రసంగాన్ని ఒకసారి గమనించి యేసు ఎవరో గమనించండి, "నా *నిమిత్తము* జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును" (మత్తయి 5:11, 12; నొక్కి చెప్పింది చేర్చబడింది) అని యేసు చెప్పారు. యేసు ప్రభువు కోసం హింసను పొందువారికి పరలోకం లభిస్తుంది. 5వ అధ్యాయంలో ఆయన ధర్మశాస్త్రమును, ప్రవచనములను "నెరవేర్చుటకు" వచ్చానని చెప్పాడు (17 వచనం). కేవలం మెస్సీయానే అలా చేయగలడు. "... అని చెప్పబడుట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా" అని చెప్పుటలో ఆయన అధికారాన్ని చూస్తున్నాం (27, 28ఎ వచనాలు; నొక్కి చెప్పింది చేర్చబడింది; 21, 22, 31–34, 38–44 చూడు).

యేసే మెస్సీయా అనుటకు, ఆయన దైవత్వమును చూచుటకు ఈ వాక్యభాగం కంటే మరో భాగం మనకు అవసరం లేదు. అంత్య దినమున యేసు తీర్పు తీర్చుటకై సింహాసనమెక్కుతారని 7:22, 23లో సూచించారు. 24, 26 వచనాల్లో దేవుని చిత్తాన్ని ప్రభువు స్వంత మాటల్లో సమీకృతం చేసారు. యేసు దైవత్వాన్ని క్లెయిం చేసారు.

"యేసు దైవమని, తను దేవుని ఏకైక కుమారుడినని నమ్ముతున్నాడేమో. అలా అయితే, ఆయన తనను తాను మోసపర్చుకుని, తనను హీనపర్చుకుంటున్నాడని" ఒకరు ప్రలాపించవచ్చు. దీనికి జాన్. ఆర్. డబ్ల్యూ. స్టాట్ యిలా వ్రాస్తున్నాడు, "కొండమీది ప్రసంగంలోని అత్యున్నత విలువైన మాటలు ఈ హీన మనస్సులోంచి వస్తాయా? ఇటువంటి అభిప్రాయానికి రావాలంటే ఎంతో నీచస్వభావం ఉండాలి."[37]

కొండమీది ప్రసంగం చేసిన బోధకునికి మనలను మనం సమర్పించుకొన కుండా, దీన్ని అధ్యయనం చేస్తే, మీ జీవితంలో ముఖ్యమైన కోణాన్ని మీరు కోల్పోయినట్లే. యేసే ఈ ప్రసంగానికి అర్థం. యేసే ఈ ప్రసంగానికి ప్రామాణ్యం. "చెప్పశక్యము కాని ఆయన వరమును (యేసును) గూర్చి దేవునికి స్తోత్రము" (2 కొరింథీయులకు 9:15)!

---

సూచనలు

[1]*కొండమీ ప్రసంగం, 1లో* "ఈలాగు ... ప్రార్థించుడి" అను పాఠములో దీని సంబంధిత చర్చను గమనించండి. [2]ప్రభువు సంఘంలో చేర్చబడడానికి ఒక వ్యక్తి ఏం చేయాలన్న విషయాన్ని మీరిక్కడ వివరించండి (అపొస్తలుల క్యాములు 2:36–38, 41, 47 చూడు). [3]*Kurios* అన్న పదానికి అనేక అర్థాలున్నాయి, కాని 21 మరియు 22 వచనాల్లో ఇది దైవిక బిరుదుగా ఉంది. [4]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 268. [5]D. Martyn Lloyd-Jones, *Studies in the Sermon on the Mount,* vol. 2 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 261. [6]H. Leo Boles, *A Commentary on the Gospel According to Matthew* (Nashville: Gospel Advocate Co., 1976), 181. [7]తీర్పు దినమున మనం దేవున్ని బ్రతిమలాడుకునే అవకాశం ఉండదు. మనలను మనం దేవుని కృపకు అప్పగించుకుని ఆయన్ను సేవించడమే మన పని. [8]*Homolegeo* అనేది సంయుక్త పదం. దీనికి "అదే విషయాన్ని చెప్పుట" అని అర్థం (*lego* ["చెప్పుట"], *homos* ["అదే విషయం"]) (W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* [Nashville: Thomas

Nelson Publishers, 1985], 120). [9]Robert H. Mounce, *Matthew,* New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1991), 71. [10]Vine, 346.

[11]కీర్తన 6:8తో పోల్చుండి. [12]“అక్రమము” అనేది *anomia* అను పదంనుండి *nomos* (“law”) (ధర్మశాస్త్రం)నకు ముందు *a* చేర్చబడింది. KJVలో “దోషం” అని ఉంది. [13]John R. W. Stott, *The Message of the Sermon on the Mount,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1978), 210. [14]Archibald Thomas Robertson, *Word Pictures in the New Testament,* vol. 1 (Nashville: Broadman Press, 1930), 63. [15]Vine, 679. [16]పాలస్తీనాలోని ఈ విషయాన్ని చదవుతుండగా, నాకు డెన్నిస్ సిమ్మాన్స్ మమ్ములను ఆస్ట్రేలియాకు తీసుకెళ్ళిన సందర్భం జ్ఞాపకం వచ్చింది. మేము ఎతైయిన కొండ ఎక్కి, అటువైపు దిగి, ఆ కింద కొద్దిమందిలో చిన్న కాలువ ప్రక్కన ఆగాము. అక్కడున్న ఎతైయిన చెట్లపై ఇరుక్కున్న చెత్తను చూసి అదేంటని డెన్నిస్‌ను అడిగాను. అందుకు బాగా వర్షం వచ్చినప్పుడు నీరు అంత ఎత్తున ప్రవహిస్తుందని, అప్పుడు చెత్త కొమ్మల్లో ఇరుక్కుంటుందని చెప్పాడు – నేను రాత్రంతా మెళకువగా ఉండి ఉరుములు వస్తాయేమోనని భయంతో కూర్చున్నాను. [17]“బుద్ధిహీనుడైన నిర్మాణకుడు ముందు చూపు లేకుండ ఎలా తుఫాను బాధిత ప్రాంతంలో ఇల్లు కట్టుకున్నాడన్న సందేహం రావచ్చు. కాని ఇక్కడ ఆ ప్రస్తావన రాదు. ఎందుకంటే, నిజానికి ఈ కథలో, ఏ శోధనలు రాకుండా, ఏ కష్టం రాకుండా సురక్షితంగా మనం ఉండలేము” (Harold Fowler, *Matthew I,* Bible Study Textbook Series [Joplin, Mo.: College Press, 1968], 437). [18]KJVలో ఒక బండ (“a rock”) అని ఉంది. కానీ గ్రీకు తర్జుమాలో the అనే ఆర్టికల్ ఉంది. [19]ఇది కాకపోవచ్చు. 26వ వచనంలోని ఇసుకకు ముందు కూడ the అనే ఆర్టికల్ ఉంది. కాబట్టి ఇక్కడి the అనే ఆర్ట్‌కల్‌కు ప్రాధాన్యత నియ్యనవసరం లేదు. [20]రచయిత తెలియదు. “The Wise Man Built His House upon the Rock”; http//www.ebibleteacher.com/children/songs.htm#Wise%20Man;Internet; accessed 10 July 2008.

[21]క్రొత్త పదాలతో పాటు క్రొత్త యాక్షన్‌ను కూడ నేర్పాను. “దేవుని వాక్యం” అన్నప్పుడు, బైబిలును తెరచినట్లు చేతులు పెట్టడం, అలాగే ఆయన చిత్తం చేయడమన్నప్పుడు ఒక వ్రేలిని పైకి చూపించడం నేర్పాను. [22]Vine, 246. [23]Dick Marcear, “What Are You Building On?” *Stafford Standard,* weekly bulletin of Stafford church of Christ, Stafford, Texas (29 January 1985). [24]సామెతలు 10:25తో పోల్చుడి. [25]Boles, 184. [26]Albert Barnes, *Notes on the New Testament: Matthew and Mark,* ed. Robert Frew (Grand Rapids, Mich.: Baker Book House, 1970), 82. [27]“ఈ మాటలు చెప్పి ముగించగానే” అన్న మాటలు ఈ ప్రసంగం ఏక ప్రసంగమని అనేక ప్రసంగాల సేకరణ కాదని తెలియజేస్తుంది. [28]Mounce, 71. *Ekplesso* అనే సంయుక్త పదం: *ek* (నుండి) మరియు *plesso* (“to strike”) (Vine, 25). [29]Lenskiలో “మూగవానివలె” అని ఇయ్యబడింది (R. C. H. Lenski, *The Interpretation of St. Matthew's Gospel* [Minneapolis, Minn.: Augsburg Publishing House, 1943], 314). [30]అధికారం అనేది *exousia* నుండి వచ్చింది..

[31]McGarvey, 166. [32]ఇందుకు ఉదహరణగా McGarvey, 167లో కనబడుతుంది. [33]Robertson, 63. [34]A. B. Bruce, “Commentary on the Synoptic Gospels,” *The Expositor's Greek Testament,* ed. W. Robertson Nicoll (London: Hodder, 1897), 136. [35]Mounce, 70. [36]E. Stanley Jones, *The Christ of the Mount* (New York: Abingdon Press, 1931), 296. [37]Stott, 222.